

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

## సాగర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, అక్టోబర్ 19 : వచ్చే ఎన్నికల్లో నాగార్జునసాగర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, నాగార్జునసాగర్ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్ అధ్యక్షతన జరిగిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ ఇన్‌చార్జీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాగార్జునసాగర్‌లో జానారెడ్డి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు కొత్తగా ముఖ్యమంత్రిని అవుతానని అంటున్నాడని, ఎమ్మెల్యేగా కూడా గెలుపొందని వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అవుతారో ప్రజలు గుర్తించాలన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కోసం శ్రమిస్తూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ ఫలాలను గడపగడపకూ అందేలా చూస్తున్న నాయకుడు, చదువుకున్న వ్యక్తి, యువకుడు నోముల భగత్‌కు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర్చేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో కొంతమంది వ్యక్తులు సొంత స్వార్థ రాజకీయాల కోసం పార్టీని వీడినంత మాత్రాన ఏమీ కాదని, పార్టీలో బలమైన నాయకులతోపాటు సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. పుకార్లు మాని నిజాన్ని యదార్థంగా మాట్లాడాలన్నారు. త్రిపురారం మండలంలో పార్టీకి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్‌కుమార్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, సర్పంచ్‌లు సుశీల్‌నాయక్, హనుమంత్‌నాయక్, చెవుల రామయ్య, వెంకట్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, మట్టయ్య, మంగ్తానాయక్‌మంగ్తానాయక్, ఎంపీటీసీలు అంబటి రాము, ధనావత్ రవి, నాయకులు నాగరాజు, మట్టయ్య పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్

## పోయింది ప్యాకేజీ లీడర్లే.. కార్యకర్తలు కాదు

- హాలియా మున్సిపల్ వైస్‌చైర్మన్ సుధాకర్

హాలియా, ఆక్టోబర్ 19 : హాలియా మున్సిపాలిటీతో పాటు అనుముల మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొంత మంది ప్యాకేజీ లీడర్లు కాంగ్రెస్‌కు అమ్ముడుపోయినంత మాత్రానా బీఆర్ఎస్‌కు వచ్చే నష్టమేంలేదని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ అన్నారు. గురువారం హాలియాని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ నాయకత్వంపై విశ్వాసం కలిగిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారన్నారు. ఇప్పుడు పార్టీ మారిన నాయకులెవ్వరూ 2018 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌లో లేరని, ఎమ్మెల్యేగా నోముల నర్సింహయ్య గెలిచిన తరువాతే వారంతా బీఆర్ఎస్‌లోకి వచ్చారన్నారు. గడిచిన రెండున్నరేండ్ల కాలంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 30 లక్షల నుంచి కోటి రూపాయల మేర అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చే ప్యాకేజీలకు ఆశపడి, బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన నాయకులు వెళ్లడం సిగ్గుచేటన్నారు. జానారెడ్డి 35 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఇప్పుడు ఆయన కొడుకు వచ్చి కొత్తగా చేసేదేమీ లేదన్నారు. గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చే నాయకులు కాకుండా ఇక్కడే ఉండి ప్రజల బాగోగులు చూసే వారినే ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో నోముల భగత్‌కుమార్ గెలుపు ఖాయమన్నారు. ప్యాకేజీ లీడర్లను ప్రజలంతా కలిసి గ్రామాల నుంచి తరిమే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చాపల సైదులు, యూత్ అధ్యక్షుడు సైదాచారి, జింకల హరిప్రసాద్, మాతంగి కాశయ్య, మురళి, జూపల్లి కృష్ణ, జానకిరాములు, బాస్కర్, మహిళా అధ్యక్షురాలు గడ్డం నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

# మరోమారు ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- సాగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నోముల భగత్ విజ్ఞప్తి
- కాంగ్రెస్‌కు క్యాడర్ లేకనే బీఆర్ఎస్ నాయకులకు ప్రలోభాలు
- జానారెడ్డికి అధికార దాహం తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధలేదు



బీఆర్ఎస్ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, నాయకులు

హాలియా, అక్టోబర్ 19 : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 35 ఏండ్లలో చేయలేని అభివృద్ధిని తాను రెండున్నరేండ్ల కాలంలో చేశానని.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. గురువారం హాలియా క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎడవెల్లి వియజేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. పదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు.

కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డికి కేవలం అధికార దాహం తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేదన్నారు. నెల్లికల్లు లిఫ్ట్ పేరుచెప్పి 20 ఏండ్లు ఓట్లు వేయించుకొని గిరిజన రైతులకు సాగునీరు ఇవ్వలేక పోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం డీ 8, 9 కెనాల్స్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేసి మోటర్ల ద్వారా నీటిని విడుదల చేస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి నీటి విడుదలను అడ్డుకున్న ఘనుడు జానారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గడిచిన ఆరేండ్లలో 1.5 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద రూ.1,235 కోట్లను ప్రభుత్వం అందించిందన్నారు. వివిధ కారణాలతో మరణించిన 1225 మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున 67 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందించిందన్నారు. ఇప్పటి వరకు 8వేల మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ.80 కోట్లు అందించామన్నారు.

### కాంగ్రెస్‌కు క్యాడర్ లేకనే ప్రలోభాలు : ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేకనే బీఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. కొంత మంది నాయకులు పార్టీ మారినంత మాత్రన కార్యకర్తలు, ప్రజలు మారరని, వారంతా బీఆర్ఎస్ వెంటనే ఉంటున్నారని పేర్కొన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేయడంతో పాటు 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. హైదరాబాద్‌తో పాటు హాలియాలో బంజారా భవన్‌కు ఎకరం స్థలం ఇచ్చి రూ. 3కోట్లు మంజూరు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి గిరిజనులు ఎప్పటికీ రుణపడి ఉంటారని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ మంచికంటి వెంటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, కర్ణ బ్రహ్మానందరెడ్డి, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు పిడిగం నాగయ్య, రవినాయక్, తాటి సత్యపాల్, గజ్జల చెన్నారెడ్డి,

వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి : ఎమ్మెల్యే

హాలియా, అక్టోబర్ 19 : శాసన సభ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ కోరారు. గురువారం హాలియాలో జరిగిన పార్టీ బూత్ కమిటీల ఇన్‌చార్జుల సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ చేరవేయాలని, వాటి వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలుపాలని సూచించారు. ఇతర పార్టీల నాయకులు ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందని, కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పార్టీల మండలాధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, పిడిగం నాగయ్య, వజ్జ ధనుంజయ్, రామగిరి చంద్రశేఖర్, గజ్జల లింగారెడ్డి, భిక్ష్యానాయక్, ఎన్నమల్ల సత్యం, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



యాగంలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా మహా చండీయాగం

త్రిపురారం, అక్టోబర్ 19 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద గురువారం అమ్మవారు మహా చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం పూజారి నరేంద్రాచార్యులు ఆధ్వర్యంలో మహా చండీయాగం నిర్వహించారు. యాగంలో 58 జంటలు పాల్గొన్నాయి. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు నిర్వాహకులు, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ నాయకులు జంగిలి శ్రీనివాస్ దంపతులు, చరణ్ దంపతులు, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 21న మండల సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 19 : ఈ నెల 21న మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఈఆర్ఓ శ్రీనివాస్




సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్ఓ శ్రీనివాస్

నిడమనూరు, అక్టోబర్ 19 : పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సెక్టార్, నోడల్ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం, ర్యాంపులు, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకటయ్య, డీఈ రామాంజనేయులు, తాసీల్దార్లు జంగాల కృష్ణయ్య, జయశ్రీ, మహ్మద్ తౌఫిక్, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఏఈలు వరలక్ష్మి, ఏఓ మునికృష్ణయ్య, నాయబ్ తాసీల్దార్ మల్లిఖార్జున్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్లు సందీప్, రాజిరెడ్డి, కోసిక అనిల్ పాల్గొన్నారు.

## రూ.1.5 లక్షలు సీజ్

నందికొండ, అక్టోబర్ 19 : సరైన పత్రాలు లేకుండా వెంట తీసుకెళ్తున్న రూ.1.5 లక్షలను పోలీసులు గురువారం నందికొండలో స్వాధీనం చేసుకున్నారు. విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్ పైలాన్‌కాలనీలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా వెంకట బుచ్చేశ్వర్‌రావు సరైన పత్రాలు లేకుండా డబ్బులు తీసుకెళ్తుండడంతో సీజ్ చేసి అధికారులకు అప్పగించారు.